# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

క్రైస్తవ తెలుగు మాసపత్రిక

NOVEMBER - 1999

# కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్

(క్రీస్తు సంఘము)

అందిస్తున్న ప్రత్యేక ఆహ్వానం

## 15వ గొప్ప బైబిల్ లెక్చర్ షిప్

| | | |
|---|---|---|
| స్థలం | : | పెర్రికోతమ్ సెమినార్ హాలు<br>కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్<br>ఫోర్డ్ స్ట్రీట్, విద్యుత్ నగర్, కాకినాడ-3. |
| తేదీలు | : | 2000 జనవరి 17 నుండి 21 వరకు<br>(సోమవారం నుండి శుక్రవారం వరకు) |
| సమయం | : | ఉదయం 10.00 గం॥లు, మధ్యాహ్నం 3 గం॥లు<br>మరియు సాయంత్రం 6.30 గం॥లు. |
| ప్రసంగీకులు | : | బ్రదర్ జాన్‌ఫోర్డ్, యు.ఎస్.ఏ.<br>బ్రదర్ బిల్ మెయర్స్, యు.ఎస్.ఏ.<br>బ్రదర్ సన్నీ డేవిడ్, న్యూఢిల్లీ,<br>బ్రదర్ రోజర్ రైట్, యు.ఎస్.ఏ.<br>ఇంకను మరి కొందరు |
| స్త్రీల కొరకు ప్రత్యేక తరగతులు | : | సోదరి నేన్సీఫోర్డ్, యు.ఎస్.ఏ.<br>స్త్రీల కొరకు ప్రత్యేక తరగతులు బోధిస్తారు. |
| సుస్వాగతం | : | మీకు, క్రీస్తు సంఘ సభ్యులందరికి హృదయపూర్వక ఆహ్వానం అందిస్తున్నాం. మరియు కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ ఈ ప్రత్యేక ఆహ్వానం ఎల్లరకు సాదర పూర్వకంగా అందిస్తోంది. |

మరో నూతన సహస్రాబ్దికాలంలో మనం అడుగిడుచుండగా రండి!

దేవుని గొప్ప వర్తమానాలు వినండి!

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

**P.O. Box 80, Kakinada, A.P. 533 001**

**Phone : 0884 - 63722**

**Editor :**

**JOSHUA GOOTAM**

**Pleading for Restoration of First Century Christianity**

సంపుటి 20 నవంబరు 1999 సంచిక 4


## "ఆరాధనకు వెళ్లిరి గాని..."

(Been to Worship - But Wrong)

క్రొత్త నిబంధన క్రైస్తవ్య చరిత్రలో నిజముగా ఘనులైన ఇద్దరి జీవితములో జరిగిన కొన్ని సందర్భములను ఇప్పుడు గమనించుదము. వారు మనస్సాక్షి గలవారై, భక్తి గలవారయినను, వారి ఆరాధన, సేవ అంతయు దేవుడు కోరిన రీతిగ యుండినను, ఆయన అంగీకరించ లేకపోయెను. ఏలయనగా అది సరియైనది కాదు. ఈ మనుష్యులు సత్ప్రవర్తన గలవారే అయినను వారి మంచితనమును బట్టి వారి ఆరాధన అంగీకారయోగ్యము కాలేకపోయెను. "ఏలయనగా కృపద్వారా మీరు రక్షింపబడిరి". వారు నిజ దేవునినే ఆరాధించిరి. గాని వారి ఆరాధన ఇకమీదట అంగీకారయోగ్యము కానిదయ్యెను.

దీనిని మిత్రులారా, మనము దీర్ఘముగ ఆలోచించవలెను. ఏలయనగా మనము ఆరాధించువాని స్వభావమును బట్టి అతని ఆరాధన అంగీకార

యోగ్యమయినదో కాదో యని తరచు నిర్ణయించుచుందుము; అయితే ఈ సందర్భములు మనస్సాక్షి కలిగియున్నంత మాత్రమున మన ఆరాధన అంగీకరించబడదు అని నిరూపించున్నవి. వాక్య ప్రకారము ఆరాధన అంతయును నిర్మలమైన మనస్సుతో చేయబడవలెనని మేము అంగీకరించుచున్నాము. అయితే నిర్మల మనస్సు ఒక్కటే దేవుని సంతృప్తి పరచలేదు. మనము ధ్యానించబోవు ఈ రెండు సందర్భములలో జరిగిన సంగతి యిదే. మానవుని మనస్సాక్షికి సత్యమును బట్టి శిక్షణనీయవలెను, "మీరు సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" అని యేసు చెప్పెను (యోహాను 8:32). సత్యమును విని దానికి లోబడినప్పుడు మన ఆరాధన అంగీకరించబడును.

మన మొదటి ఆరాధికుడు ఐతియోపియా దేశపు నపుసంకుడు (అపో.కా. 8:26-40). అతడు అబిసీనియానుండి నిజదేవుని నారాధించు నిమిత్తము చాల దూరము ప్రయాణించెను.. అతని హృదయాలోచనను, నిర్మల మనస్సును మనలో ఎవరును శంకించరు. ఆరాధించుటకతడు యెరూషలేమునకు వెళ్ళి ఇప్పుడు తిరిగి వచ్చుచుండెను.

మన రెండవ ఆరాధికుని గూర్చి అపో.కా. 10వ అధ్యాయములో చెప్పబడినది. మనము మొదటి రెండు వచనములను చదువుదము: "ఇటలీ పటాలమనబడిన పటాలములో శతాధిపతియైన కొర్నేలీ అను భక్తిపరుడొకడు కైసరయలో ఉండెను. అతడు తన యింటివారందరితో కూడ దేవునియందు భయభక్తులు గలవాడై ఉండి, ప్రజలకు బహు ధర్మము చేయుచు ఎల్లప్పుడు దేవునికి ప్రార్ధన చేయువాడు". ఎంత సత్పురుషుడో! భయభక్తులు కలిగి, ప్రజలకు బహు ధర్మము చేయుచు, ఎల్లప్పుడును ప్రార్ధన చేయువాడు. నిజముగా అతడు దేవునినారాధించెడి వాడు.

మంచి మనస్సాక్షిగల ఆరాధనను మాత్రమే దేవుడు కోరుచున్న యెడల, నమ్రతగల ఐతియోపీయుడు, భక్తిగల ఈ ఇటలీ దేశస్థుడు మాత్రమే యెహోవాకు చాలును-గాని అది సరిపోలేదు. ఎందువలన? ఈ ప్రశ్నకు మనము సంతృప్తికరమైన

సమాధానము కనుగొన్నయెడల, దేవునికి అంగీకారయోగ్యమైన ఆరాధన యెట్టిదో ఎరుగగలము.

## సత్యారాధన

సత్యాన్వేషణలో దీక్షగలవారమై దైవ వేదమునకు వెళ్లి అందు మనమందున్న సమస్యకు జవాబు వెదుకుదము. సత్యారాధన అనగా యేమిటి ?

మనము ఎవరిని ఆరాధించినను సరిపోవునా ? సరిపోదు అని మనందరము ఏకముగా జవాబు ఇచ్చెదము. ఏలయనగా, "ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను" అని యేసు చెప్పెను (మత్తయి 4:10). **దేవునికి చేయు ఆరాధన అంతయు అంగీకారయోగ్యమైనదా ?** మరల యేసు **జవాబిచ్చుచున్నారు: ప్రభువా, "ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక** రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును".

మనము ఎక్కడారాధించినను వ్యత్యాసమున్నదా ? మోషే ధర్మశాస్త్రము క్రింద వ్యత్యాసమున్నది. సమరయ స్త్రీతో యేసు మాట్లాడుచు ప్రజలు ఆరాధించవలసిన స్థలము యెరూషలేము అనియు రక్షణ యూదులదనియు చెప్పెను (యోహాను4). ఇశ్రాయేలు రాజైన యరోబాము దాను, బేతేలు అను పట్టణములలో ఆరాధన స్థలములను నిర్మించినందున, "నెబాలు కుమారుడైన యరోబాము ఇశ్రాయేలువారు ఘోర పాపము చేయుటకు కారకుడాయెను" అను భయంకర పేరును సంపాదించుకొనెను.

క్రొత్తనిబంధన ప్రకారము ఒక ప్రత్యేక స్థలములో దేవుని నారాధించవలెనని ఆదేశించెనా ? అవునని నా విశ్వాసము. పరిశుద్ధాత్మ యొక్క మాటలను చదువు కొందము. "క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక, ఆమేన్" (ఎఫెసీ 3:21). మనము దేవుని సంఘములోలేదా సంఘము ద్వారా మహిమ పరచవలెనని ఆయన చెప్పుచున్నాడు. అట్టి హెచ్చరికను మనము తేలికగా ఎంచరాదు ఏలయనగా : "ఎవడైనను మోషే ధర్మశాస్త్రమును

నిరాకరించిన యెడల ఇద్దరు ముగ్గురు సాక్షుల మాటమీద, కనికరింపకుండ వానిని చంపించుదురు. ఇట్లుండగా దేవుని కుమారుని పాదములతో త్రొక్కి, తాను పరిశుద్ధ పరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించిన వాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును?" (హెబ్రీ 10:28,29). అయినను మనము దేవుని యొద్దకు వచ్చునప్పుడు, క్రీస్తు ద్వారా రానియెడల, మన విమోచన నిమిత్తము దేవుడు చేసిన బలిని నిరాకరించుచున్నాము.

మనమందరము ఎరిగియుండియు, మరచిపోయిన ఒక సంగతిని మీకు జ్ఞప్తి చేయగోరుచున్నాను : 'సంఘము' అను క్రొత్త నిబంధన పదముఎన్నడు ఒక బిల్డింగును (గుడిని) సూచించుట లేదు గాని దేవుని బిడ్డలందరినీ లేక ఒక ప్రదేశమునందున్న క్రైస్తవ సమాజమును సూచించు చున్నది. అందువలన దేవుని సంఘములో ఆరాధించుట యనగా ఒక గుడిలో యని అర్థము కాదు. మనము దేవుని సంఘము ద్వారా ఆరాధించవలెనంటే మనము సంఘములో యుండుట అత్యవసరము. పరిశుద్ధాత్ముడు దీనిని సమర్థించుచున్నాడు: "ఇల్లు కట్టువారైన మీరు తృణీకరించిన రాయి ఆయనే; ఆ రాయి మూలకు తలరాయి ఆయెను. మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అపొ.కా. 4:11,12).

యేసులో యుండుట అనగా ఆయన శరీరములో యుండుట; ఆయన శరీరములో యుండుట అనగా ఆయన సంఘములో యుండుట (ఎఫెసీ 1:22,23). "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియై యుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" (కొలస్స 1:18). "సంఘమను శరీరమునకు ఆయనే శిరస్సు" "మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి" (1కొరింథీ 12:13). క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీ 3:27).

యాకోబు బావిదగ్గర మన ప్రభువు సమరయ స్త్రీతో చేసిన సంభాషణను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకొందము. రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నదని యేసు ఆమెకు చెప్పుట ముగించెను. తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు" అని ఆయన చెప్పెను (యోహాను 4:23).

## ఐతియోపియా ఘనుడు

మరల ఐతియోపియా నపుంసకుని, ఇటలీ శతాధిపతిని గుర్తుకు తెచ్చుకొని మనము గ్రహించిన విషయములను బట్టి వారి ఆరాధన ఎందుకు అంగీకరింపబడలేదో గమనింతము. వారి ఆరాధన ఆత్మతో గాని, సత్యముతో గాని ఉండి యుండకపోవచ్చును. వారి మనస్సులు నిర్మలమైనవనుటలో సందేహము లేదు. అందువలన దేవునియెడల వారి ఆత్మ సదుద్దేశములనే కలిగియుండిరి. యేసు సత్యమై యున్నాడు. వారి ఆరాధన ఆయన ద్వారా జరుగలేనందున అది అంగీకరింపబడలేదు. "నేనే మార్గమును, సత్యమును, జీవమును, నాద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు" (యోహాను 14:6). వారు ఆయనయందు లేనందున ఆయనద్వారా ఆరాధించలేకపోయిరి.

అయితే అట్టి దృఢమైన భక్తి విశ్వాసములు ప్రతిఫలము లేకుండ దేవుడు పోనియ్యనందున మనము సంతోషించుచున్నాము. దేవుడు తన ఆత్మ ద్వారా ఐతియోపియ నపుంసకుడు ప్రయాణము చేయు రథమునొద్దకు ఫిలిప్పును పంపెను; అపొస్తలుడైన పేతురును భక్తిగల అన్యుడైన కొర్నేలి యింటికి పంపెను.

ఆత్మచే నడిపింపబడిన ఈ బోధకులు ఈ మనుష్యులకు, వారి ఆరాధన అంగీకరింపబడవలెనన్న ఏమి చేయవలెనని చెప్పిరి? అపొ.కా. 8:35 నుండి చదువండి: అందుకు ఫిలిప్పు నోరు తెరచి, ఆలేఖనమును అనుసరించి అతనికి యేసును గూర్చిన సువార్తను ప్రకటించెను. వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్ళున్న యొకచోటికి వచ్చినప్పుడు నపుంసకుడు ఇదిగో నీళ్ళు; నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు

ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. వారు నీళ్ళలో నుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను. నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్ళెను.

ఇప్పుడతడు సంతోషించుచున్నాడు; అతడు దేవుని నెరుగును, దేవునిచేత ఎరుగబడిన వాడాయెను. అతనికి యేసును గూర్చి బోధింపబడినది. దేవునికి అంగీకార యోగ్యముగ నుండవలెనన్న అతడు తిరిగి జన్మించవలెనని గ్రహించెను. అట్లు చేసిన యెడల అతడు క్రీస్తునందుండ గలడని గ్రహించెను. "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2కొరింథీ 5:17). క్రీస్తులోనికి వచ్చుట అనగా ఆయన యందు విశ్వాసముంచి లోబడవలెనని అతడు గ్రహించెను. "యేసుక్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవుని మూలముగ పుట్టియున్నాడు" (1యోహాను 5:1). "ఆయన తనకు విధేయులైన వారికందరికిని నిత్యరక్షణకు కారాకుడాయెను" (హెబ్రీ 5:10). క్రీస్తులోనికి ప్రవేశింపజేయు విధేయతను జూపు మెట్టు బాప్తిస్మము అని అతడు గ్రహించెను. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా" (రోమా 6:3).

అతడు సిలువను గూర్చి, మరణమును గూర్చి, మహిమ గల పునరుత్థానమును గూర్చి వినెను. దానిని విశ్వసించి తన యజమానికి విధేయత చూపుచు క్రీస్తు సేవకొరకు తన్నుతాను అప్పగించుకొనుటకు సంసిద్ధుడాయెను. రక్షణపొందుట కున్న షరతులను గ్రహించి, ప్రభువు బోధకుని, ఇదిగో నీళ్ళు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమి ? యని అడిగెను. మిత్రులారా, పరిశుద్ధాత్ముని జవాబును వినుడి: "నీవు విశ్వసించిన యెడల పొందవచ్చును". ఎవరయినను బాప్తిస్మము పొందకుండా ఆటంకపరుచునది ఇదే, ఏలయనగా వారు దేవుని అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచరు. అతడు క్రీస్తునందున్న తన విశ్వాసమును ఘనముగా ఒప్పుకొనిన తరువాత ఆయనతో కూడ బాప్తిస్మము ద్వారా పాతిపెట్టబడి తన ప్రయాణమును సంతోషముతో కొనసాగించుటకు లేచెను.

నీవు వినిన సువార్తవలన నీవు బాప్తిస్మము పొందవలెనని ప్రేరేపింపబడితివా? దేవుని రాజ్యపు విత్తనము ఒకే ఒక్కటి ఉన్నది; అది ఎల్లప్పుడు ఒకే ఫలమును పండించును.

## భక్తిపరుడైన కొర్నేలీ

మీరు అపొస్తలుల కార్యములు 10వ అధ్యాయమును చూచిన యెడల కొర్నేలీ దేవునికి అంగీకార యోగ్యుడెట్లు కాగలడో పరిశుద్ధాత్ముడు పేతరు ద్వారా బోధించుట గ్రహించగలరు. యొప్పెలో యున్న పేతురు కొరకు కబురు పెట్టమని దూత కొర్నేలీకి ఎందుకు చెప్పెను ? దేవుడే అతనికి ప్రత్యక్షముగా బోధించలేడా? బోధించుమను గొప్ప ఆజ్ఞ మనుష్యులకీయబడినందున, మానవుల ద్వారా తప్ప నొక విధముగా రక్షణ మార్గమును ఆయన ఎవనికి బయలుపర్చలేదు. "దేవుని జ్ఞానాను సారముగా లోకము తన జ్ఞానముచేత దేవుని ఎరుగకుండినందున, సువార్త ప్రకటనయను వెర్రితనముచేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను" (1కొరింథీ 1:21). క్రీస్తును గూర్చి మన మెరిగినదంతా ఆత్మ నడిపింపుగల ఆ మనుష్యులు క్రొత్తనిబంధనలో వ్రాసిన దానిని బట్టియే కదా ?

అయితే కొర్నేలీని అతనిభక్తిగల కుటుంబమును ఆయనతో సంబంధము కలిగి యుండునట్లు దేవుడేమి చేయును? ఆ మనుష్యుని యొక్క విశ్వాసము నీతికల్గునట్లు ఎట్లు పరిగణింపబడును ? వారు నిత్యరాజ్యమునకెట్లు వారసులు కాగలరు ?

మొదటిగా దేవునిదూత కొర్నేలికి కనబడి, "ఇప్పుడు నీవు యొప్పేకు మనుష్యులనుపంపి, పేతురు అనుమారుపేరుగల సీమోనును పిలిపించుము" అని చెప్పెను (అపొ.కా. 10:5). అట్లు అతడు అపొస్తలుని కొరకు పంపించెను. అయితే ఈలోగా ఒక అద్భుతము ద్వారా అన్యజనులు కూడ యూదుల వలే దేవుని సంఘములోనికి సరిసమానముగా చేర్చబడుదురని బోధింపబడెను. ఇంతవరకును జాతి, మత ద్వేషమును బట్టి పేతురు ఈ సత్యమును గ్రహింప

కుండెను. చివరగా శంకించుచు యున్న యూదా సహోదరులతో కైసరయకు పేతురు వచ్చి కొర్నేలీ యింట ప్రవేశించెను. వారి ధర్మశాస్త్రము ప్రకారము ఇది సరియైనది కాదు. అందువలన అనుమానమును, భయమును వారు త్వరగా జయించలేకపోయిరి.

సత్యమార్గమును గూర్చి వినుటకు వారికున్న ఆసక్తిని గ్రహించి యూదులతో వారికిని సమానహక్కు గలదని దృఢముగా నమ్ముచు పేతురు వారికి యేసుక్రీస్తు సువార్తను బోధించెను. ఇంకను అనుమానించుచున్న యూదులకు సాక్షార్థముగ దేవుడు వారిమీద పరిశుద్ధాత్మను కుమ్మరించెను. అన్యజనులు వాక్యమును విని విశ్వసించిరి.

పేతురు ఈ సంగతిని చూచినప్పుడు తనతో వచ్చిన వారితో, "మనవలె పరిశుద్ధాత్మను పొందిన మీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్ళకు ఆటంకము చేయగలడా అని చెప్పి యేసుక్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను" (అపొ.కా. 10:47,48).

అద్భుతరీతిగ పరిశుద్ధాత్ముడు పొందిన ఈ అన్యజనులు నీటిలో బాప్తిస్మము నొందవలెనని పేతురు వారిని ఎందుకు ఆజ్ఞాపించెను ? "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును" అని యేసు అతనికిని, మిగిలిన అపొస్తలులకును చెప్పినందుచేతనే కదా ? (మార్కు 16:16). మరల "మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" (మత్తయి 28:19,20). మరల యేసు ఇట్లనెను: "ఒకడు నీటిమూలముగాను, ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 3:5). ఇవన్నియును అపొస్తలులు ఎరిగినందువలన,

క్రీస్తు మాటను జవదాట కూడదని అతడెరిగినందున వారినట్లాజ్ఞాపించెను. మీరు, నేను కూడ అట్టి నిర్మలమైన విశ్వాసము కలిగి యేసు చెప్పిన మాటను అక్షరాల నెరవేర్చగల నమ్మకము మనందరకు ఉండవలెనని నా కోరికయై యున్నది.

ఘనుడైన ఈ ఇటలీ మనుష్యుడును, అతని భక్తిగల కుటుంబమును దేవుని దృష్టిలో మంచివారే. వారు సత్యమును గ్రహించిరి. వీరిపై కుమ్మరింపబడిన పరిశుద్ధాత్ముడు అన్యజనులను మార్చుటకు పంపబడలేదు; సువార్త ఆ పని చేసెను. ఏలయనగా రక్షణ నిచ్చుటకు అది దేవుని శక్తియై యున్నది (రోమా 1:16). అన్యజనులు కూడ దేవునికి అంగీకారమైన వారని యూదులను నమ్మించుట కొరకు పరిశుద్ధాత్ముడు పంపబడెను.

మిత్రులారా, మీరు యేసుక్రీస్తునందు దేవుని మహిమ పరుచుచున్నారా? ఆయన చెప్పిన ఈ మాటలు మీకు గుర్తు ఉన్నవా ? "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప ఎడును తండ్రి యొద్దకు రాడు". క్రీస్తునందుండుట వలన ఆయన కృపా సింహాసనము యొద్దకు చేరు తరుణము ఇప్పుడు మనకు దొరకుటయే గాక, ఆయనతో ఆత్మీయ బంధము కలిగియున్నప్పుడు, రాబోవు శ్రేష్టమైన లోకములో మరింత సన్నిహితబంధము మనకు ఏర్పడునని మీకు తెలియ జేయగోరుచున్నాను: "మరియు ఆయన మరణము యొుక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గలవారమైనయెడల, ఆయన పునరుత్థానము యొుక్క సాదృశ్య మందును ఆయనతో ఐక్యము గలవారమై యుందుము" (రోమా 6:5). మరల, "ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము" (1యోహాను 3:2).

మిత్రులారా, మీరు దేవుని నారాధించుచున్నారు; గాని మిమ్మును ఆయన అంగీకరించుచున్నాడా ? మీ ఆరాధన క్రీస్తు ద్వారా యున్నదా ? మీరు ఆయన యందున్నారా? ఆయన వాక్యమునకు లోబడుట ద్వారా మీ పాపములు ఆయన

రక్తమునందు కడిగివేయబడెనను, నిశ్చయత మీకున్నదా ? మిత్రులారా, నేడు మీరాయన స్వరమును వినిన యెడల మీ హృదయములను కఠినపరచకుడి.

- జె.సి. బెయిలీ.

# కేథలిక్కుల మతము క్రైస్తవ్యము కాదు - 1
(Catholicism is not Christianity - 1)

పరిచయము : ఇంతవరకు మనము రోమన్ కేథలిక్కు సంఘము ఉద్భవించడానికి దోహదపడిన చారిత్రక సత్యములను గమనించగలిగాము. తదుపరి రెండు పాఠములలోను ఈ మతసంస్థ యొక్క ప్రాథమిక దోషములను పరిశీలించబోవుచున్నాము. ఈ పరిశీలనలో దానియొక్క బోధలు మోసకరమైనవని మాత్రమే గాక, క్రొత్త నిబంధనలో యేసుక్రీస్తు స్థాపించిన సంఘమునకు అది కేవలము భిన్నమైనదని కూడా తెలిసికొనబోవుచున్నాము.

మానవ కల్పిత పద్దతులను బట్టి లోకములో ప్రబలియున్న ఈ సంస్థనే క్రైస్తవ్యమని చాలమంది తలంచుట దురదృష్టకరం. అయితే కేథలిక్కుల మతము క్రైస్తవ్యము కాదు.

ఈ మాటను మనం ఎట్లు నిరూపించగలము ? మనము చేయు పరిశోధనలో దాని పునాదిని, నాయకత్వమును (శిరస్సును), దాని అధికార పీఠమును (కేంద్రమును), దాని బోధలను గమనించుదాము. తద్వారా తన్ను గూర్చి చెప్పుకొను ఆరోపణలను కూడ గమనించుటకు వీలగును.

## I అది నిర్మించబడిన పునాది సరియైనది కాదు
(It was built on the wrong foundation)

క్రైస్తవ్యము ఇట్లనుచున్నది : క్రీస్తు "ఈబండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవని" చెప్పెను (మత్తయి 16:18).

11\.

"వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు, ఈ పునాది యేసుక్రీస్తే" (1కొరింథీ 3:11).

"క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడి యున్నారు" (ఎఫెసీ 2:20).

కేథలిక్కుల మతము ఇట్లనుచున్నది: "మన ప్రభువైన యేసుక్రీస్తు ఒకే ఒక్క సంఘమును నిర్మించెను. దానిని పేతురుపై నిర్మించుటకు ఆయన అభీష్ట మాయెను. గనుక పేతురును పునాది రాయిగా గుర్తించని ఏ సంఘమైనను క్రీస్తు సంఘము కానేరదు. గనుక అది నిలువ నేరదు, అది దేవుని వలననైనది కాదు" (Gibbons, Page 82- The Imminent Catholic Historian).

## II దానికి సరియైన శిరస్సు లేదు
## (It has the wrong head)

### పోపు సంఘమునకు శిరస్సా ?

క్రైస్తవ్యము : జెబెదయి కుమారుల తల్లి క్రీస్తుతో తన కుమారులు ఆయన రాజ్యమందు కుడి ఎడమ స్థానములు కలిగియుండాలని కోరినప్పుడు యేసుక్రీస్తు ఇట్లు చెప్పెను: "అన్యజనులలో అధికారులు వారి మీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో

12.

గొప్పవారువారి మీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. మీలో ఆలాగుండకూడదు; మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండలెను" (మత్తయి 20:20-28).

అపొ.పౌలు మిగతా అపొస్తులందరితోను సమానుడు (2కొరింథీ 11:5). పేతురు తానే కొందరి చేత పంపబడ్డాడు (అపొ.కా. 8:14).

"మరియు భూమిమీద ఎవనికైనను తండ్రి అని పేరు పెట్టవద్దు; ఒక్కడే మీ తండ్రి, ఆయన పరలోకమందున్నాడు" (మత్తయి23:9).

"తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును" (మత్తయి 23:12).

"సంఘము అను శరీరమునకు ఆయనే (క్రీస్తే) శిరస్సు" (కొలస్స 1:18).

''మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తము పైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము" (ఎఫెసీ 1:22-23).

13\. "క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు" (ఎఫెసీ 5:23).

కేథలిక్కు మతము : "అపొస్తలుల కార్యములలో పరిశుద్ధుడైన పేతురు, సౌలు ఇశ్రాయేలు గోత్రములో ఉన్నతుడుగా అగుపడినట్లు. తన సహోదరులలో తలగా ఉండి ప్రతి పరిచర్య విధిలోను ముఖ్యపాత్ర వహించుచు అగుపడుచున్నాడు.... గనుక దీని యర్ధమేమంటే గౌరవములోను, స్థానములోను పేతురు ప్రధముడు మాత్రమే గాక, అధికారములోను కూడ ప్రధముడే" (Gibbons Page 83-84).

## పేతురు మొదటి పోపా ?

## (Was Peter the first Pope ?)

క్రైస్తవ్యము ఇట్లనుచున్నది : "మరియు భూమిమీద ఎవనికైనను తండ్రి అని పేరు పెట్టవద్దు. ఒక్కడే మీ తండ్రి, ఆయన పరలోకమందున్నాడు" అని యేసు బోధించెను (మత్తయి 23:9).

పోప్ అను మాటకు తండ్రియని అర్ధము!

కేథలిక్కు మతము : "పరి-పేతురు మొదటి బిషప్పు లేక పోప్ అని పిలువబడెను" (Gibbons, Page 87).

"సంఘముపై సర్వశ్రేష్టమైన తన

అధికారమును దేవుడు పేతురుకును, అతని వెంబడి వచ్చు రోమా పట్టణ బిషప్పులకును అప్పగించెను. క్రీస్తువారే వ్యక్తిగతముగా ఈ భూలోకంలో ఎట్టి అధికారమును కలిగియుండగలడో అట్టి అధికారము వీరికి అప్పగింపబడెను" (Newman 1:508).

గమనిక : పేతురు తానొక పోప్‌నని ఎన్నడు చెప్పుకొనలేదు సరిగదా, "యేసుక్రీస్తు దాసుడును, అపొస్తలుడైన సీమోను పేతురు" అనియు (2పేతురు 1:1), "తోటి పెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చినసాక్షిని" అనియు పరిచయము చేసికొనెను (1పేతురు 5:1). "ప్రధాన కాపరి" (1పేతురు 5:4) అను మాటను అతడు తన కొరకుగాక, క్రీస్తు కొరకు వినియోగించెను. పేతురు తన మొదటి పత్రికను ఇంచుమించు క్రీస్తుశకము 62-63 సం॥లో వ్రాసియుండెను.

అపొ.కా. 8:14లో "సమరయ వారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని, పేతురును యోహానును వారియొద్దకు పంపిరి" అని వ్రాయబడియున్నది. అపొస్తలులు పేతురును పోపుగా పరిగణించియుంటే, వారే అతనిని ఎందుకు పంపారు ?

యెరూషలేములో జరిగిన సభలో అంతిమ నిర్ణయమును పేతురు కాదు గాని యాకోబు ప్రకటించెను. దీనిని బట్టి పోపులాంటి అధికారమును పేతురు ఏ మాత్రము కలిగి యుండలేదని అర్ధమగుచున్నది (అపొ.కా. 15:13,19).

పేతురు తప్పుడు బోధ చేయగా పౌలు అతనిని ముఖాముఖిగా ఎదిరించి, సరిచేసెను (గలతీ 2:11). పేతురు పొరబడని వాడా ? కానేకాదు !

పోపులు పెండ్లి చేసికొనకూడదు. అయితే పేతురు వివాహితుడు (మార్కు 1:30; లూకా 4:38).

పౌలు రోమీయులకు వ్రాసిన పత్రికలో (క్రీ॥శ 60) ఇంచుమించు రెండు డజనుల క్రైస్తవుల పేర్లను చెబుతు వారిని ఘనపర్చుచున్నట్లు చూడగలము. అయితే రోమా పట్టణములో (కొందరి ఉద్దేశ ప్రకారము పోపుగాయున్న) పేతురు పేరును అతడు ప్రస్తావించనే లేదు ! (రోమా 16వ అధ్యా).

అపొ.కా. 10:24-26 చదివితే పేతురు యొక్క ప్రవర్తనకు పోపుల యొక్క ప్రవర్తనకు ఎంత వ్యత్యాసమున్నదో గ్రహించుకోగలము.

## పేతురు ఎన్నడైనా రోమాలో యుండెనా ?

(Was Peter ever in Rome ?)

| | |
|---|---|
| క్రైస్తవ్యము | : ఇందు విషయమై బైబిలు మౌనియై యున్నది. |
| కేథలిక్కు మతము | : "పరి-పేతురు అతని అధ్యక్ష పీఠమును అంతియొకయనుండి రోమాకు మార్చు కొనెను గనుక అతడు రోమా పట్టణపు మొదటి బిషప్పు అని పిలువబడెను. అక్కడ పౌలుతో సహా హతసాక్షి ఆయెను" (Gibbons, Page 87). |
| | 'పరి-పేతురు యొక్క మొదటి పత్రిక లోని అంతరంగిక రుజువును బట్టియు, అతని తరువాత అతని స్థానమునలంక రించిన వారి సాక్ష్యమును బట్టియు, మరియు ప్రముఖ ప్రొటెస్టాంటు వ్యాఖ్యాన |

16.
కర్తల సాక్ష్యమును బట్టియు పేతురు యొక్క అధ్యక్ష పీఠము రోమాలో యుండినట్లు నిర్ధారణ యగుచున్నది" (Gibbons, Page 87).

గమనిక : రోమా పట్టణపు బిషప్పు ముఖ్యుడని, కాన్‌స్టాంటినోపిల్, యెరూషలేము అంతియొకయలలోనున్న బిషప్పులకంటె అతడు ఉన్నతుడనే అబద్ధ సిద్ధాంతమును బట్టి, పేతురు రోమాలో యుండెనని నిరూపించుటకు కేథలిక్కు సంఘము పడుగాపులు పడవలసి వచ్చింది. పేతురు మొదటి పోపా ? యను అంశమును గగుచేసి మరొకమారు చదవండి. పేతురు ఎన్నడైనా రోమాలో యుండెనను సంగతిని ఎవరును దృఢముగా నిరూపించలేదు. ఒకవేళ అతడక్కడకు వెళ్లినను, కేథలిక్కులు చెప్పుచున్నట్లు అతడు అక్కడ 25 సంవత్సరాలున్నట్లు గాని, పోపుగా యున్నట్లుగాని నిరూపించుటకు ఏ విధమైన ఆధారములు లేవు.

గ్రంధకర్తయగు గిబ్బన్స్ చెప్పినవి కేవలము అతని మాటలే. పేతురు నిజముగా తన అధ్యక్ష పీఠమును రోమాకు మార్చుకొనెనా ? దానికి ఆధారము ? సున్న ! పేతురు ఈ మాటలను సమర్థించునా ? అయితే ఎక్కడ ? అతని వెంబడి వచ్చిన వారు ఈ మాటలను సమర్ధించుదురా ? అతడొకవేళ రోమాలో యుండినను అతడు అక్కడ పోప్ అయ్యుండెననుటకు ఏ విధమైన ఆధారములు లేవు. ప్రొటెస్టాంటు వ్యాఖ్యానకర్తలు నిజంగా సాక్ష్యమిచ్చారా ? వారు పోప్‌ను విశ్వసిస్తారా ?

## 17.

# పోప్‌లు పేతురు తరువాత వరుసగా వచ్చినవారా ?

(Are Popes Peter's Successors ?)

క్రైస్తవ్యము : ఈ విషయంలో బైబిలు మౌనియై యున్నది.

కేథలిక్కు మతము : "సంఘమును పాలించుటకు పేతురుకు అవసరమైన ఎట్టి ఆధిక్యతలు అనుగ్రహింపబడెనో అవి అపొస్తలులకు రాజకుమారుడైన పేతురు తరువాత వచ్చిన రోమా పట్టణ బిషప్పులకు కూడ సంక్రమించెనని గమనించవలెను" (Gibbons, Page 89).

"పోప్ ఇన్నోసెంట్ III అనువాడు పేతురు తరువాత వచ్చిన వారికి క్రీస్తు, సంఘము పైనే గాక, భూలోక మంతటిపైనా అధికార మిచ్చెనని విశ్వసించెను" (Gibbons, Page 98).

గమనిక : గ్రంధకర్తయగు గిబ్బన్స్ ఇట్లనుచున్నాడు : "సంఘము పేతురుతో మృతిజెందలేదు. అది యుగాంతము వరకు నిలిచి యుండవలెను. తత్ఫలితముగా అధికారయుక్తమైన ఘనతలు ఏమైతే పేతురుకు ఆపాదించబడెనో అవి అతని మరణముతో అంతమొందలేదు గాని, అతని తరువాత అతని స్థానములో యుండువారికి తరము వెంబడి తరము వరకు ఆపాదించబడెను. అపొస్తలుల కాలములో సంఘమునకు ఏకైక పాలకుడెట్లవసరమో, అన్ని కాలములలోను కూడ దానికి అట్టివాడవసరము" (Gibbons, Page 89).

యివి గంభీరమైన ప్రకటనలు ! పేతురు తరువాత అతని స్థానములో మరొకడుండాలని ఎవరు చెప్పారు ? ఈ తలంపు

ఎక్కడ ఉద్భవించింది ? బైబిలులోనా ? కానేకాదు! అది మానవుల మస్తిష్కములో ఉద్భవించింది. ఈ ఆరోపణలను బలపర్చు రుజావు ఇసుమంతకూడా ఎక్కడా లేదు ! యిది కేథలిక్కుల బోధయొక్క మచ్చుతునక. అపొస్తలులు పునరుత్థానుడైన క్రీస్తునకు ప్రత్యక్ష సాక్షులు (అపొ.కా. 1:22; 2పేతురు 1:16; అపొ.కా. 10:41; 26:16-17లను చదవండి). సాక్షి అన్నవాడు తానేమి చూచాడో దానికే సాక్ష్యమియ్యగలడు. క్రీస్తు పునరుత్థానమునకు సాక్షులు గనుకనే వారు అపొస్తలులయ్యారు. అందువలన అపొస్తలుల తరువాత వారి స్థానమునే వచ్చిన (Successors). అపొస్తలులు ఎవరు లెరు. ఒకవేళ పేతురు మొదటి పోపుగా యున్నను, అతడు రోమాలో 25 సంవత్సరములున్నను (ఈరెండు అబద్ధాలే), అపొస్తలుల స్థానములో వచ్చిన వారిని గూర్చిన ఏ విధమైన రుజావులు లేవు. యిది కేథలిక్కుల అబద్ధబోధ.

## పోపులు పొరబడనివారా ?

### (Are Popes Infallible ? )

| | |
|---|---|
| క్రైస్తవ్యము | : బైబిలు ఈ విషయంలో మౌనియై యున్నది. |
| కేథలిక్కులు | : క్రీ॥శ॥ 1870లో వేటికన్ సభ (Vatican Council) ఇట్లు తీర్మానించెను: "రోమన్ ప్రధాన గురువు తన ఆలయమునుండి, క్రైస్తవులందరి బోధకుడుగా, లేక పాదిరిగా మాట్లాడు నపుడు, సర్వశ్రేష్ఠమైన అతని అపొస్టాలిక్ అధికారము చొప్పున, విశ్వాస సంబంధమైన బోధను నిర్వచించునపుడు గాని, సార్వజనిక సంఘము అనుసరించ |

19.
దగిన నీతులను గూర్చి మాట్లాడునపుడు గాని, ధన్యుడైన పేతురు ద్వారా దైవిక సహాయము వలన అతడెన్నడును పొరబాటు చేయడు. దీనిని దైవిక విమోచన కర్త విశ్వాస నిర్వచనములోను, నీతుల లోను తన సంఘమునకు స్వాస్థ్యముగా ననుగ్రహించెను. గనుక రోమా ప్రధాన కాపరియొక్క సంస్కరణలెన్నడు సవరింప తగినవి కావు. అవి సంఘము యొక్క ఆమోదము వలన కలిగినవి కావు" (Mathews, Page 35).

దిగువ సంగతులు గమనించుము :

రోమన్ కేథలిక్కుల ఈ ఆరోపణలను గూర్చి బైబిలులో యేమీ వ్రాయబడక పోయినను, చరిత్ర పుటలు మనము తిరుగవేస్తే వారి ఆరోపణలకు అది కేవలం విరుద్ధముగా యున్నది.

- క్రీ॥శ॥ 606లో ఉద్భవించిన బోనిఫేస్ III అను మొదటి పోపు నుండి ఇప్పటి వరకు ఇంచుమించు 200 మంది పోపులు వచ్చిపోయినట్లు చరిత్ర వలన మనకు తెలియును.
- అయితే ఇంచుమించు 70 సంవత్సరముల మట్టుకు ఎవడును పోప్‌గా పరిపాలించని ఒక కాలమున్నది.
- ఒకప్పుడు 1044 నుండి 1046 వరకు యున్న కాలములో ముగ్గురు పనికి మాలిన వారు, ప్రతి ఒక్కడు పోప్‌ననే చెప్పుకొనెను. వారు బెనిడిక్ట్ III, సిల్వెస్టర్ III, గ్రెగరీ VI అనువారు (Renwick, Page 87).
- వారిలో పోప్ ఎవడో యను విషయంలో వారిలో వారికి 29 సార్లు ఘర్షణ జరిగెను.

- 9వ శతాబ్దములో పురుషుని వేషము వేసికొనిన పోప్‌జోవన్ (Pope Joan) అను స్త్రీ రెండున్నర సంవత్సరముల మట్టుకు పోప్‌గా పాలించెను (Mosheim, Page186).
- నిజానికి పోప్‌లు అనేక సందర్భాలలో తప్పునే సమర్థించారు.
- కేలిక్స్టస్ అనునతడు పేట్రిపేషన్ దూషణను బోధించెను.
- లైబేరియస్ అనునతడు ఏరియన్ దూషణను సమర్థించెను.
- జోజిమస్ అనునతడు పెలాజియనిజమ్‌ను సమర్థించగా, ఇన్నోసెంట్ I అనునతడు దానిని దేవదూషణయని ఖండించెను.
- **లియో II అనునతడు 6వ ఎక్యూమినికల్ కౌన్సిల్ ద్వారా హోనోరియస్** అనునతడు దేవదూషకుడని ఖండించెను.
- బైబిలు యొక్క లేటిన్ వల్గేట్ తర్జుమాను సిక్టస్V అను పోపు అది అధికారపూరితమైనదని, యదార్థమని ప్రకటించిన తరువాత దానిలో రెండువేలకు పైగా పొరబాట్లున్నట్లు కనుగొనబడినవి (All references from Mathews, Page 59-62).
- విజ్ఞాన శాస్త్ర సంబంధమైన సత్యములు ప్రకటింపబడుచు యుంటే, పోపులు వాటిని దేవదూషణయని ఖండించారు. ఉదాహరణకు :
- మన సూర్య కుటుంబమునకు సూర్యుడు కేంద్రముగా యున్నాడను కోపెర్నికస్ సిద్ధాంతమును గలిలియో ప్రకటింపగా పోప్ అతని దేవదూషకుడుగా ఖండించెను. యిది 1704 సంవత్సరములో జరిగెను. అయితే యిది ప్రశ్నింపతగని సత్యమని శాస్త్రజ్ఞులు అందరు ఒప్పుకొందురు. పోప్ పొరబడనివాడా ? (Mathew, Page 69).
- ప్రపంచములో గొప్ప అవినీతి పరులును, నీచతత్వమును కలిగిన వారిలో కొందరు పోపులైరి.
- చెప్పుకోవాలంటే వారిపేర్లు, వారి క్రియలు చాల ఎక్కువ. సంఘచరిత్ర

గ్రంధమేదైనను వాటి వివరములు మీకు ఇయ్యగలవు (Halley's Hand Book, Pages 881-883).

1873లో అమెరికా బిషప్ పుర్సెల్ (Purcell) అనునతడు, "రోమా యొక్క దుష్ట పోపులు కొందరు ఇప్పుడు తమ పాపప్రాయశ్చిత్తమును నరకాగ్నిలో చెల్లించుచున్నారని" బహిరంగముగా ప్రకటించెను.

యిది పొరబాటు పడని జ్ఞానమా ? అవినీతి పరుడైన వాడొకడు మత సంబంధమైన విషయాల్లో పొరబాటులేని పరిపూర్ణ నిర్ణయాలు చేయగలడా? అతడు అవినీతి పరుడైయుండి, భక్తిపరునిగా నటించుచుండిన యెడల అతడు వేషధారియైన యెడల అతని తీర్పులు ఎట్లు నమ్మతగినవి ?

## పోపులు దైవసమానులా ?

(Are Popes Equal to God ?)

క్రైస్తవ్యము : "దేవుడొక్కడే" (ఎఫెసీ 4:6).
"ప్రభువు ఒక్కడే" (ఎఫెసీ 4:5).

కేథలిక్కులు : పోప్‌లియో III అనువాడు జూన్ 20, 1894లో, "భూమి మీద మేము దేవుని స్థానములో యున్నాము" అని ప్రకటించెను. గ్రెగరీ IX అనుపోపు, పోపు మానవుడు కాదుగాని దేవునిగా పరిగణింప బడాలని ప్రకటించాడు.

ఒక క్రొత్త పోప్‌కు కిరీటము ధరింప జేసేటప్పుడు క్రీస్తు శరీరమునకు సాదృశ్యముగా యున్న రొట్టె ఎక్కడ ఉంచబడుతుందో సరిగ్గా అదే స్థానములో కూర్చుని యుండగా ప్రజలు అతని

ఆరాధిస్తారు.

"మన దేవుడును ప్రభువునైన పోప్" అని అతడు సంబోధింపబడ్డాడు (Phillips, Page 351).

గమనిక : ఏదైనా ఒక సంగతిని ఆరోపించుకొనినంత మాత్రాన అది సత్యమైపోదు !

## III కేథలిక్కు సంఘ అధికార స్థావరము భిన్నమైనది
(Its Source of Authority is Different)

### బైబిలు ఒక్కటి మాత్రమే అధికార స్థావరమా ?

క్రైస్తవ్యము

"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2తిమో 3:16,17).

యేసు కొందరు మతనాయకులతో "మీరును మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించుచున్నారు ? ........ మీరు పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్ధకము చేయుచున్నారు" అని చెప్పెను (మత్తయి 15:3,6).

23.

"ఆయనను (క్రీస్తును) అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈలోకసంబంధమైన మూల పాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్త్వ జ్ఞానము చేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి" (కొలస్స 2:8) అని అపో.పౌలు హెచ్చరించెను.

కేథలిక్కులు

బైబిలును మరియు సంఘము యొక్క పారంపర్యాచారములును దైవిక విశ్వాస నియమములే (Concil of Trent, Sess IV ).

పోపు పొరబడనివాడు (Infallible). అందువలన అవుసరమైతే బైబిలులోనిది దేనినైనా మార్చుటకు అతనికి అధికారము కలదు. మరియు సంఘము యొక్క స్వరము (Concils) కూడ పొరబడనిదే.

అందువలన సంఘము, మానవకల్పిత పారంపర్యాచారములు దేవుని వాక్యమును నిరర్ధకము చేయుచున్నవి.

గమనిక : కేథలిక్కు కార్డినల్స్ కొందరు పోప్ పయస్III కి సమర్పించిన పత్రములో నుండి దిగువనుదహరించిన పంక్తులు తీయబడినవి. అది పేరిస్ పట్టణంలో నేషనల్ లైబ్రరీలో ఇప్పటికిని భద్రపరచబడి యున్నది. దాని Vol.2, Pages 650,651 లో ఇట్లున్నది :

"మనకు వ్యతిరేకముగా రేకెత్తించబడిన అల్లకల్లోలములు,

తుఫానులకు కారణం యేదీ కాదు గాని బైబిలు గ్రంధము మాత్రమే. వాటివలన మనము ఇంచుమించు నాశనం గావించబడ్డాము. నిజానికి మన సంఘాలలో జరుగువాటిని బైబిలుతో ఒకడు పోల్చి చూచిన యెడల అతడు వెంటనే వ్యత్యాసాన్ని కనుగొంటాడు. సరిగదా మన బోధలు తరుచు బైబిలుకు భిన్నముగను, దానికి వ్యతిరేకముగను యున్నట్లు కనుగొంటాడు'' (Howard, Page 17).

గమనిక :

దీనికి ఇంకా మనం ఏమైనా చెప్పాలా ?

**కేథలిక్కుల చరిత్ర గతంలో ఏమంత మంచిది కాదుగాని ఇప్పుడు అంతా మారిపోయిందని కొందరంటారు.** వాళ్లు నిజంగా మారిపోయారా ? కేథలిక్కుల తలంపులు, ఉద్దేశాలు మారిపోయినవా ? నేను పొరబడని వాడనుకానని పోప్ ఎన్నడైనా ప్రకటించాడా ? మనం చూచిన వారి బోధల్లో దేనినైనా వారు విసర్జించారా? బైబిలు ఒక్కటి మాత్రమే మా మార్గదర్శియని వాళ్లు ఒప్పుకొంటారా ? కేథలిక్కు సంఘము యొక్క సైన్యములు అంతము చేయబడి, రోమాలో దాని భూభాగము కొన్ని ఎకరాల మట్టుకే పరిమితం చేయబడడం తప్ప ఇంకేమి మారింది ? దాని చేతిలో ఇంకా అపరిమితమైన ధనం యున్నది. తాను గతంలో చేసుకొన్న ఆరోపణలను ఇంకా అది చేస్తునే యున్నది. దాని ఉద్దేశ్యములు ఇంకా అవే : మానవుల యొక్క సామాన్య ఆధ్యాత్మిక జీవితాలను తన సంపూర్ణ ఆధికృతకు లోబరచుకొనడమే అవి !!

## ముగింపు

దాని పునాది, శిరస్సు, అధికార కేంద్రములను బట్టి చూస్తే కేథలిక్కుల మతము క్రైస్తవ్యము కాదు.

# సంక్షిప్త వార్తలు

1999 అక్టోబరు 6వ తేదీ రాత్రి సోదరులు దేవరపల్లి అబ్రాహాముగారు ప్రభువునందు నిద్రించిరి. రోడ్డు ప్రమాదములో సంభవించిన తీవ్రమైన గాయముల వలన ఆయన కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిరి. 13వ తేదీనాడు ఆయన స్వగ్రామమైన నడిపూడిలో జరిగిన స్మారక సభకు పలువురు బంధువులు, మిత్రులు, సువార్తికులు హాజరై దుఃఖములో యున్న కుటుంబమునకు ఆదరణ కలిగించిరి. అబ్రాహాముగారు నడిపూడి, బండార్లంక, అగ్రహారము, పాలగుమ్మి గ్రామములలో క్రీస్తు సంఘములను స్థాపించి గొప్ప సువార్త పరిచర్య గావించిరి. అబ్రాహాముగారు విడిచి వెళ్లిన సంఘముల భారమును వారి ఏకైక కుమారుడు చిరంజీవిగారు ఇప్పుడు వహించుచున్నారు.

సోదరులు రోయస్ ఫ్రెడరిక్‌గారు, జాషువా గూటంగారు అక్టోబరు 6వ తేదీనాడు పెదపల్లలోను, 7వ తేదీనాడు ఆచంట, కరుగోరుమిల్లిలోను, 8వ తేదీనాడు ఉప్పలగుప్తం బడుగువారి పేటలోను, పేరాయిచెరువు ఆదిలక్ష్మి పేటలోను, 10వ తేదీనాడు ఎంట్రుకోన, దేవగుప్తంలోను సువార్త కూటములను జరిపించిరి. వీటన్నిటిలో రోయస్‌గారు వాక్యపరిచర్య గావించిరి. మొత్తం 12మంది బాప్తిస్మము పొందిరి. 10వ తేదీ ఉదయం ఎంట్రుకోనలో నిర్మించబడిన నూతన ఆలయమునకు ప్రారంభోత్సవము చేసిరి. పెదపళ్ళలో గుమ్మడి ఇశ్రాయేలు, ఆచంటలో పి.సామ్యేలు రాజు, కరుగోరుమిల్లిలో యన్.మోజెస్, బడుగువారి పేటలో పండు అర్జునరావ్, ఆదిలక్ష్మిపేటలో పి.సత్యనారాయణ, ఎంట్రుకోనలో వై.ప్రభుదాస్ మరియు దేవగుప్తంలో యన్.ఏలియా గార్లు వాక్యపరిచర్య గావించు చున్నారు.

అక్టోబరు 20, 21వ తేదీలలో ప్రకాశం జిల్లా కొమరోలులో సువార్త సభలు బైబిలు క్లాసులు జరిగెను. ఆ కూటములలో సోదరులు జాషువాగూటం, తోటకూర ప్రకాశరావ్ మరియు టి.హెన్రీపాల్ గార్లు వాక్యపరిచర్య గావించిరి. పరిసర ప్రాంతములనుండి వచ్చిన అనేకమంది సువార్తికులు ఈ కూటములకు హాజరై సహవాసములో పాల్గొనిరి. కొమరోలులో సోదరులు టి.ప్రకాశరావ్‌గారు చక్కని సువార్త పరిచర్య గావించుచున్నారు.

అక్టోబరు 27వ తేదీనాడు పశ్చిమ గోదావరి జిల్లా కొమ్మరలో సువార్తికులు సదస్సు జరుగును. ఈ పత్రిక ముద్రించుసరికి సోదరులు ఆ సదస్సు కొరకు సిద్ధపడుచున్నారు. 2000 సంవత్సరం జనవరి 17 నుండి 21 వరకు కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్‌లో గొప్ప బైబిలు లెక్చర్‌షిప్ జరుగును. దానిలో ముఖ్య ప్రసంగీకులుగా బిల్‌మెయర్స్, జాన్‌ఫోర్డ్ మరియు సన్నీడేవిడ్ గార్లు వచ్చుచున్నారు. ఈ లెక్చర్‌షిప్‌కు అందరూ ఆహ్వానితులే.

RNI Regd. No. 69973/98
Postal Regd. No. VM/KD/02/99

From :

SATYA VAKKU
P.O. BOX 80,
KAKINADA - 533 001.

To

*Edited & Published and Owned by Joshua Gootam & Published at Satya Vani-Church of Christ & Printed by him at Satya Vani Publications, Sambhamurthy St., KAKINADA - 533 004. Editor : Joshua Gootam*